# శ్రీ విష్ణు వన్ మ్యాన్ షో..

టాలీవుడ్ యువ హీరో శ్రీ విష్ణు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం స్వాగ్. ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇక ఈ చిత్రంలో పెళ్లి చూపులు ఫేమ్ రీతూ వర్మ కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ సీనియర్ నటి మీరా జాస్మిన్ కీలక పాత్రల్లో నటిస్తుంది. ఈ సినిమాను దసరా కానుకగా అక్టోబర్ 04న విడుదల చేయనున్నట్లు చే యనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రక టించింది. ఈ క్రమంలోనే తాజాగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది. స్టోరీని రివీల్ చేయకుండా శ్రీ విష్ణు మరోసారి తన కామెడీతో ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా శ్రీ విష్ణు నాలుగు పాత్రల్లో అలరించబోతుండగా.. రీతూ వర్మ కూడా డ్యూయల్ రోల్‌లో నటిస్తున్నట్లు తెలుస్తుంది. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రానుండగా.. దక్ష నగార్కర్, శరణ్య ప్రదీప్, సునీల్, రవిబాబు, గెటప్ శ్రీను, గోప రాజు రమణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అంది




స్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టి.జి.విశ్వ ప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# చిన్న పాత్రల నుంచి స్టార్ హీరోయిన్ రేంజ్‌కి

స్టార్ స్టేటస్ సాధించిన అతికొద్ది మంది తెలుగు హీరోయిన్లలో రీతూవర్మ ఒకరు. ఎంతో శ్రమిస్తేగానీ ఆమె ఈ స్థాయికి రాలేదు. హీరోయిన్ ఫ్రెండ్స్‌లో ఒకరిగా ఆమె కనిపించిన సినిమాలు చాలా ఉన్నాయి. 'పెళ్లి చూపులు'తో హీరోయిన్ స్థాయికి చేరుకున్న రీతూ.. కనులు కనులను దోచా యంటే, వరుడు కావలెను, టక్ జగదీష్ చిత్రాలతో స్టార్ హీరోయిన్ రేంజ్‌కి ఎదిగింది. తెలుగు హీరోయిన్లలో ప్రామిసింగ్ యాక్ట్రెస్‌గా పేరు సంపాదించుకుంది. తమిళంలోనూ క్రేజీ ప్రాజెక్టులు చేస్తున్నది. ఇవే కాక హాట్‌స్టార్ కోసం ఓ వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నది. ఇది తను చేస్తున్న తొలి సిరీస్. ఇదిలావుంటే.. 'స్వాగ్' సినిమాతో త్వరలో ఆమె ప్రేక్షకుల ముందుకు రానున్నది. ఇందులో వింధ్యామర వంశ మహారాణి రుక్మిణీదేవి పాత్రలో మెరవనున్నది రీతూ. ఈ సినిమాలో ఆమె పాత్ర హైలైట్‌గా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు.



# 700 మంది డ్యాన్సర్లతో రష్మిక సాంగ్



దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లో కూడా సత్తా చాటుతున్నది కన్నడ సోయగం రష్మిక మందన్న. 'పుష్ప' 'యానిమల్' చిత్రాలతో ఆమె హిందీ బెల్ట్‌లో తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించు కుంది. ప్రస్తుతం రష్మిక మందన్న చారిత్రక చిత్రం 'ఛావా'లో నటిస్తున్నది. విక్కీ కౌశల్ కథానాయకుడు. ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ జీవిత కథ ఆధారంగా, ఆయన మొఘల్స్‌పై చేసిన అసామాన పోరాటం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని భారీ వ్యయంతో రూపొందిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలోని ఓ పాటను 700 మంది డ్యాన్సర్లతో తెరకెక్కించబోతున్నారని తెలిసింది. శంభాజీ మహారాజ్ పట్టాభిషిక్తుడయ్యే సందర్భంలో వచ్చే ఈ పాట కోసం సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారట. 16వ శతాబ్దం నాటి సంగీత వాయిద్యాలతో మరాఠీ జానపద శైలిలో ఏ.ఆర్. రెహమన్ ట్యూన్ సిద్ధం చేశారని తెలిసింది. మహారాష్ట్రలోని రాయ్‌ఘడ్ కోటలో ఈ పాటను చిత్రీకరించబో తున్నారు. 700 మంది డ్యాన్సర్లు, 1000 మందికిపైగా జూనియర్ ఆర్టిస్టులతో ఈ పాటను కన్నులపండువగా తీర్చిదిద్దబో తున్నామని దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ చెప్పారు. ఇందులో కథానాయిక రష్మిక మందన్న నృత్యాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయని అన్నారు. శివాజీ సావంత్ రాసిన 'ఛావా' నవల ఆధారంగా అదే పేరుతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. డిసెంబర్ 6న ప్రేక్షకుల ముందుకురానుంది.

# కంగనా 'ఎమర్జెన్సీ'కి భారీ ఊరట




బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ నటిస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'. భారత దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితం ఆధారంగా వస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం కోర్టులో సెన్సార్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ సినిమా సెప్టెంబర్ 06న విడుదల కావాల్సి ఉండగా.. సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో వాయిదా పడింది. ఈ సినిమాలో తమను తక్కువగా చూపించారంటూ విడుదల అడ్డుకోవాలని మధ్యప్రదేశ్‌లోని ఒక వర్గం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అయితే దీనిపై విచారణ జరిపిన కోర్టు వారి వాదనలను పరిగణలోకి మూవీలోని కొన్ని సన్నివేశాలను తొలగించాలని సెన్సార్ బోర్డుకు సూచించింది. అయితే ఈ సినిమాలోని కొన్ని సీన్స్ కట్ చేస్తే.. సర్టిఫికెట్ ఇస్తామని సెన్సార్ బోర్డు నిర్మాణ సంస్థకు చెప్పింది. దీంతో ఈ విషయంపై నిర్మాణ సంస్థ కొంత సమయం కావాలని కోరగా.. బెంచ్ తదుపరి విచారణను సెప్టెంబర్ 30కు వాయిదా వేసింది. అయితే సోమవారం బాంబే హైకోర్టు దీనిపై మరోసారి విచారణను చేపట్టింది. సెన్సార్ బోర్డు సూచించిన మార్పులకు తాము అంగీకరించామని నిర్మాణ సంస్థ బాంబే హైకోర్టుకు తెలిపింది. అలాగే.. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సూచించిన మార్పుల అమలు కోసం ఒక ఫార్మాట్‌ను కోర్టుకు సమర్పించినట్లు నిర్మాణ సంస్థ ప్రకటించింది. అయితే సెన్సార్ సుచించిన మార్పులకు నిర్మాణ సంస్థ ఒప్పుకోవడంతో 'ఎమర్జెన్సీ' సినిమా విడుదల అడ్డంకులు తొలగిపోనున్నట్లు తెలుస్తుంది. మరోవైపు బెంచ్ తదుపరి విచారణను అక్టోబర్ 3కు వాయిదా వేసింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999